# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

బుధవారం 9 ఆగష్టు 2023 8 పేజీలు


## కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు



2 లో..

-జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) మోతిలాల్

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

జిల్లాలో కుష్టువానయధి నిర్మూలనకు సంబంధిత శాఖల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) మోతిలాల్ అన్నారు.

## యువతా మేలుకో

# ఓటు నమోదు చేసుకో



వివరాలు 2 లో..




ఈనెల 26, 27 తేదీల్లో ప్రత్యేక కార్యక్రమం

ఆదిలాబాద్ ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో సమీపిస్తున్న నేపథ్యంలో అర్హులైన వారు ఓటు నమోదు చేసుకోవాలని ఎన్నికల సంఘం సూచిస్తోంది. ఓటు నమోదుతోపాటు జాబితాలో మార్పులు చేర్పులు చేసుకునేందుకు ఇదివరకే దరఖాస్తులు ఆహ్వానించారు. ఈనెల 21న ముసాయిదా జాబితా విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఓటు నమోదుపై ఎన్నికల సంఘం దృష్టిసారిస్తోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలనే ఉద్ధేశ్యంతో ఈనెల 26, 27 తేదీల్లో ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని చేపడు తున్నారు.ఆరెండ్రోజుల పాటు పోలింగ్ కేంద్రాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు స్థానిక బిఎల్ఓలు (బూత్‌స్థాయి అధికారి) అందుబాటులో ఉంటారు. 2023 అక్టోబర్ 1 నాటికి 18ఏళ్లు నిండితే వారు ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. ఇప్పటివరకు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోని వారికి ఫారం-6, ఇతర ప్రాంతానికి శాశ్వతంగా వెళ్లినవారు, చనిపోయిన వారి పేర్లు తొలగించేందుకు ఫారం-7, జాబితాలో పేరు ఉండి చరవాణి, ఇంటి నెంబర్, తల్లి తండ్రి పేర్లతో పాటు ఇంకా ఏమైనా.....



వివరాలు 2 లో..

## జిల్లాల్లో వ్యవసాయ కమతాల గణన పకడ్బందీగా

# చేపట్టాలి

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

దేశంలో వ్యవసాయ స్థితిగతులు తెలుసుకోవడంతో పాటు అభివృద్ధి ప్రణాళిక, సామాజిక ఆర్థిక విధాన రూపకల్పనకు ప్రభుత్వం వ్యవసాయ గణన నిర్వహిస్తుందని ఈ నేపథ్యంలో జిల్లాలో వ్యవసాయ కమతాల గణన పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో 2015-16లో 10వ గణన జరిగిందని, 2021-22 ఆధార సంవత్సరాంగా తీసుకొని ఈ నెల నుండి వ్యవసాయానికి సంబంధించి పూర్తి వివరాలు సేకరించేందుకు వ్యవసాయ-రైతు సంక్షేమశాఖ ఆదేశాల మేరకు రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన అర్థ గణాంక శాఖ ఉన్నతాధికారులు ఈ నెల 10న జిల్లా సిబ్బందికి గణనపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ, విస్తరణ అధికారులు, ఉపగణాంక అధికారులు, మండల వ్యవసాయ, విస్తరణ అధికారులు, ఉపగనాంక అధికారులు, మండల ప్రణాళిక, గణాంక అధికారులకు మొబైల్ యాప్ ద్వారా పూర్తి అవ గాహన కల్పించడం జరుగు తుందని తెలిపారు.



జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

## బాసర ట్రిబుల్ ఐటీలో నేలరాలిన మరో విద్యా

# కుసుమం

2లో...

రెండు నెలల్లో ముగ్గురు విద్యార్థుల మృతి



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

బాసరలో ట్రిబుల్ ఐటీలో గత రెండు నెలల్లో ఇద్దరు విద్యార్థుల మృతి చెందిన సంఘటన మరువకముందే, మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కలకలం రేపుతుంది. విద్యార్థుల వేధింపులా?మానసిక క్షోభానా...?అధికారుల నిర్లక్ష్యమా.?ఏమిటో తెలియదు కానీ విద్యార్థుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతుంది. మంగళవారం రోజున ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం(పియూసి) చదువుతున్న జాదవ్ బబ్లూ అనే విద్యార్థి ఎవరు లేని సమయంలో హాస్టల్ గదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న అధికారులు అబ్బాయిని కిందికి దించి చికిత్స నిమిత్తం నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో అక్కడి డాక్టర్లు అప్పటికే చనిపోయాడని డిక్లేర్ చేశారని తెలిపారు.

## అడవి బిడ్డల కళలను

# రక్షించాలి

2లో...



కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :

ప్రపంచంలో 90 దేశాలకు పైగా గిరిజన ప్రజలు నివసిస్తున్నారు. జనాభా పరంగా దాదాపు 37 కోట్లు. వారు సుమారు 4 వేల భాషలు మాట్లాడుతారు. ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా మాట్లాడే భాషల్లో ఆరు భాషలు ఆదివాసులు మాట్లాడినవే. భారతదేశంలో 700 కంటే ఎక్కువ గిరిజన సమూహాలు ఉన్నాయి. భారతదేశంలో గిరిజనుల జనాభా 8.6 శాతం. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో....

# జిల్లాలో వ్యవసాయ కమతాల గణన పకడ్బందీగా చేపట్టాలి

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** దేశంలో వ్యవసాయ స్థితిగతులు తెలుసు కోవడంతో పాటు అభివృద్ధి ప్రణాళిక, సామాజిక ఆర్థిక విధాన రూపకల్పనకు ప్రభుత్వం వ్యవ సాయ గణన నిర్వహిస్తుందని ఈ నేపథ్య ంలో జిల్లాలో వ్యవసాయ కమతాల గణన పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో 2015-16లో 10వ గణన జరిగిందని, 2021-22 ఆధార సంవత్సరాంగా తీసుకొని ఈ నెల నుండి వ్యవసాయానికి సంబంధించి పూర్తి వివరాలు సేకరించేందుకు వ్యవసాయ-రైతు సంక్షేమశాఖ ఆదేశాల మేరకు రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన అర్ధ గణాంక శాఖ ఉన్నతాధికారులు ఈ నెల 10న జిల్లా సిబ్బందికి గణనపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ, విస్తరణ అధికారులు, ఉపగణాంక అధికారులు, మండల వ్యవసాయ, విస్తరణ అధికారులు, ఉపగనాంక అధికారులు, మండల ప్రణాళిక, గణాంక అధికారులకు మొబైల్ యాప్ ద్వారా పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వానాకాలం, యాసంగిలో రైతులు సాగు చేసే పంటలీ వివరాలను ప్రతి సంవత్సరం సర్వే చేయడం జరుగుతుందని, ప్రభుత్వ చేపట్టనున్న వ్యవసాయ గణనలో సామాజిక వర్గాల వారిగా రైతుల సంఖ్య, సాగు కమతాల విస్తీర్ణం, పంటల వివరాలు, సాగునీరు, యంత్రాల వినియోగం, కౌలు రైతులు ఇతర వ్యవసాయ సంబంధిత పూర్తి సమాచారిన్ని



సేకరించడం జరుగుతుందని, భూ కమతాల వారిగా రెవెన్యూ గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణ కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ, విస్తరణ అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రత్యేక యాప్‌లో వివరాలు నమోదు చేస్తారని, ఉప గణాంక, మండల ప్రణాళిక, గణాంక అధికారులు పర్యవేక్షకులుగా సాంకేతిక సలహాలు అందించి ఈ మాసాంతంలోగా ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల 10వ తేదీన ఒక్క రోజు శిక్షన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, సాంకేతిక పద్దతిలో వివరాల నమోదు వలన ఖచ్చితమైన సమాచారం లభిస్తుందని తెలిపారు. 2015-16లో చేపట్టిన ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ గణన ప్రకారంగా జిల్లాలో 18 మండలాలు, 383 రెవెన్యూ గ్రామాలలో 1 లక్షల 57వేల 56 మంది రైతులు 3లక్షల 69వేల 978 ఎకరాలలో వ్యవసాయ సాగు చేస్తున్నారని, 1 లక్షా 6వేల 185 మంది 2.47 ఎకరాలలోపు సన్నకారు రైతులు, 34వేల 118 మంది 2.48 ఎకరాల నుండి 4.93 ఎకరాలలోపు చిన్నకారు రైతులు, 14వేల 123 మంది 4.94 ఎకరాల నుండి 9.87 ఎకరాల వరకు పాక్షిక మధ్యస్థం రైతులు, 2వేల 899 మంది 9.88 ఎకరాల నుండి 24.70 ఎకరాల వరకు మధ్యస్థం రైతులు, 221 మంది 24.70 ఎకరాల పైన పెద్ద రైతులు ఉన్నారని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్ల ద్వారా సాంకేతిక పద్దతిలో వివరాలు సేకరిస్తారని, ప్రభుత్వ రైతు బంధు కొరకు రైతుల ఆధార్‌కార్డు, బ్యాంక్ ఖాతా, భూమి విస్తీర్ణం వివరాలు సేకరించిందని, వాటిని పరిగణలోకి తీసుకుంటూ అదనపు సమాచారాన్ని నమోదు చేసేలా ఏర్పాట్లు చేయాలని, 3 దశలలో గణన పూర్తి చేయాలని తెలిపారు. మొదటి విడతలో పేరు, సామాజిక స్థితి, సాగు విస్తీర్ణం, భూమి వినియోగం(వ్యక్తిగత, ఉమ్మడి, సంస్థాగత0 పురుషులు/మహిళలు అన్ని వివరాలు సేకరించి రెవెన్యూ గ్రామం వారిగా నమోదు చేయడం జరుగుతుందని, 2వ విడుతలో ఎంపిక చేసిన 20 శాతం గ్రామాలలో అదనంగా మరికొంత సమాచారం, 3వ దశలో 7శాతం గ్రామాలలో సాగు ఖర్చులు, యంత్రాల వినియోగం, ఎరువులు, విత్తనాలు, సేంద్రియ వ్యవసాయం, ప్రభుత్వ రాయితీలు ఇతర వివరాలు సేకరించి యాప్‌లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో గణన ప్రక్రియ సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# బాసర ట్రిబుల్ ఐటీలో నేలరాలిన మరో విద్యా కుసుమం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** బాసరలో ట్రిబుల్ ఐటీలో గత రెండు నెలల్లో ఇద్దరు విద్యార్థుల మృతి చెందిన సంఘటన మరువకముందే, మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కలకలం రేపుతుంది. విద్యార్థుల వేధింపులా?మానసిక క్షోభానా...? అధికారుల



నిర్లక్ష్యమా.?ఏమిటో తెలియదు కానీ విద్యార్థుల ఆత్మహత్యల పరంపర కొన సాగుతుంది. మంగళవారం రోజున ఇంటర్మీ డియట్ మొదటి సంవత్స రం(పియూసి) చదువుతున్న జాదవ్ బబ్లూ అనే విద్యార్థి ఎవరు లేని సమయంలో హాస్టల్ గదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న అధికారులు అబ్బాయిని కిందికి దించి చికిత్స నిమిత్తం నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో అక్కడి డాక్టర్లు అప్పటికే చని పోయాడని డిక్లేర్ చేశారని తెలిపారు. బబ్లూ సోదరుడు కూడా ఇక్కడే చదువు తున్నట్టు తెలుస్తుంది. మధ్యాహ్నాం వరకు ఆయ నతో మాట్లాడినట్లు సమా చారం. బబ్లూ స్వస్థలం సంగా రెడ్డి జిల్లా నారాయ ణఖేడ్‌గా గుర్తించారు. అధి కారులు చెప్పిన వివరాల ప్రకారం గద మూడు రోజు లుగా అనా రోగ్యం, ఐ ఇన్‌ఫెక్షన్‌తో బాధ పడుతూ రూమ్‌లోనే ఉన్నట్లు చెబు





తున్నారు. వ్యక్తిగత కారణాల తోనే విద్యార్థి ఆత్మహత్య చేసు కున్నట్లు అధికారులు తెలిపారు. ఆత్మ హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియల్సి ఉంది. ఆసుపత్రి వద్దకు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు చేరుకొని ఆందోళన చేపట్టారు. విద్యార్థి సంఘాల నాయకులకు పోలీసులకు మధ్య స్వల్ప తోపులాట జరగింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును ప్రారంభించారు.

# కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి** :జిల్లాలో కుష్టువానయధి నిర్మూలనకు సంబంధిత శాఖల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) మోతిలాల్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా వైద్య-ఆరోగ్య శాఖ అధికారి డా॥జి.సి సుబ్బారాయుడు, జిల్లా గ్రామీణభివృద్ది అధికారి బి.శేషాద్రి, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పి.రవీందర్ రెడ్డిలతో కలిసి కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమం సంబంధిత కరపత్రాలు, గోడ్రపతులు, బుక్లెట్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 16నుండి 31వ తేదీ వరకు కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తింపు ఉద్యమం-2023 నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కుష్టువ్యాధి మైకో బ్యాక్టి రీయం లెప్రె అనే బ్యాక్టీరియా వలన చర్మానికి, నరాలకు వచ్చే అతి సామాన్యమైన వ్యాధి అని, వ్యాధి లక్షణాలు బహిర్గతం కావ డానికి సగటున 3నుండి 5సం॥ల సమయం పడు తుందని తెలిపారు. ఈ వ్యాధి వయస్సు లింగబేధం సంబంధం లేకుండా ఎవరికైనా రావచ్చని, వంశపారంపర్యం కాదని, బహుళ ఔషధ చికిత్సతో 6నెలల నుండి 12నెలల్లో పూర్తిగా నయం అవుతుందని, కుష్టవ్యాధి రోగులు పూర్తి సామాజిక జీవితం గడపవచ్చని తెలిపారు. చర్మంపై ఏ రకమైన మచ్చ ఉన్నా దగ్గరలోని ఆరోగ్య కార్యకర్తను కాని, ఆరోగ్య కేంద్రంములోని వైద్యులను కాని సంప్రదించాలని, కుష్టువ్యాధి చికిత్స అన్ని ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 737 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, బృంద సభ్యులు ఉదయం 7గం॥ల నుండి 9.30గం॥ల వరకు ఇంటింటికి తిరిగి గ్రామాలలో రోజుకు 25 ఇండ్ల చొప్పున పట్టణాలలో రోజుకు 30 ఇండ్ల చొప్పున సందర్శించి వ్యాధి గ్రస్తులను గుర్తించి అవగాహన కల్పించడం జరుగుతుందని, జిల్లాలో ప్రభావిత మండలాలైన కోటపల్లి, వేమనలప్లి, జన్నారం, మంచిర్యాల, బెల్లంపల్లి, భీమిని వైద్యాధికారులు 100 శాతం స్క్రీనింగ్ చేయాలని, ఈ కార్యక్రమంలో ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని, రోజు వారి నివేదిక అందించాలని తెలిపారు. అనంతరం 10వ తేదీ నుండి నిర్వహించనున్న బోద వ్యాధి నివారణ కొరకు మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కొరకు మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. బోద వ్యాధి నివారణ కొరకు అందరు

## యువతా మేలుకో ఓటు

# నమోదు చేసుకో

ఆదిలాబాద్ ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** 2023 అక్టోబర్ 1 నాటికి 18ఏళ్లు నిండితే వారు ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. ఇప్పటివరకు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోని వారికి ఫారం-6, ఇతర ప్రాంతానికి శాశ్వతంగా వెళ్లినవారు, చనిపోయిన వారి పేర్లు తొలగించేందుకు ఫారం-7, జాబితాలో పేరు ఉండి చరవాణి, ఇంటి నెంబర్, తల్లి తండ్రి పేర్లతో పాటు ఇంకా ఏమైనా తప్పులు ఉంటే సరి చేసుకునేందుకు వీలుగా ఫారం-8 బిఎల్‌ఓల వద్ద అందుబాటులో ఉంటాయి. నమోదుకు వెళ్లేవారు వెంట ఒక పాస్ ఫోటో, ఆధార్ కార్డు తీసుకెళ్లాలి.

**సెప్టెంబర్‌లో మరోసారి...**

ఈనెలలో చేపట్టే కార్యక్రమంలోనూ ఎవరైనా తప్పిపోతే...వారికి సెప్టెంబర్ 2,3 తేదీల్లో బిఎల్‌ఓలు మరోసారి పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారు. వారి వద్ద ఉండే ఓటు జాబితాను పరిశీలించుకోవచ్చు. తమపేరు ఉందా లేదా అనేది చూసుకోవచ్చు. ఏదైనా కారణంతో పేరు లేకపోతే వెంటనే దరఖాస్తు చేసుకోవచ్చు. అనంతరం వచ్చిన దరఖాస్తులు పరిశీలించిన తర్వాత అక్టోబర్ 4న ఓటరు తుది జాబితా విడుదల చేస్తారు.

# అడవి బిడ్డల కళలను రక్షించాలి

కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** ఆదివాసుల పాత్ర ఎంతో దోహదపడింది. జార్ఖండ్ బీర్సా ముండా విశాఖమాన్యం ప్రజలు ఆదిలాబాద్ జిల్లా మర్సు కోల రాంజిగోండ్ వారు భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని అమరులయినారు. ఆదివాసులు అంటేనే వారి జీవనశైలీ,ఆహారపు అలవాట్లు ఆచారాలు, వేశాధరణ, సంస్కృతి, సాంప్రదాయాలు ఇతరులతో భిన్నంగా ఉంటాయి. ప్రపంచ వ్యాప్తంగా జాత్యాంహకారం, వర్ణ వివక్ష, సరళీకరణ వంటి అనేక కారణాల వల్ల ఆదివాసులు తమ ఉనికిని,గౌరవాన్ని కాపాడుకోవడానికి కష్టపడుతున్నారు. ఆదివాసుల జీవన నైపుణ్యాలను, వారి స్థితిగతులను మెరుగుపర్చుటకొరకు అంతరించిపోతున్న ఆదివాసి సమూహాలను రక్షించుటకు వారి యొక్క సంస్కృతి సాంప్రదాయాలను భావి తరాలకు అందించుటకు హక్కుల రక్షణ కొరకు మొదటి సారిగా జనీవాలో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 1994లో 49/214 తీర్మాణం చేసి ఆదివాసుల రక్షణ కొరకు వారి హక్కులను సంరక్షించుటకు అన్ని దేశాలు ప్రణాళికలు తయారు చేసి వాటిని అమలు చేయాలని ఆదివాసుల హక్కుల సంరక్షణ కొరకు చర్యలు చేపట్టాలని సూచించింది. అందుకోసం ప్రతీ సంవత్సరం ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసి దినోత్సవంగా జరుపుకోవాలని సూచించింది. ఇందులో 60 దేశాలు మాత్రమే ఐక్యరాజ్య సమితి సూచించిన ప్రకారం ఆదివాసుల హక్కుల సంరక్షణకు చర్యలు చేపడుతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆదివాసులకు అనేక చట్టాలు ఉన్నప్పటికి కొన్ని చట్టాలను తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు అమలు చేయడంలో ఒక అడుగు వెనుకనే ఉన్నాయని చెప్పవచ్చు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో షెడ్యూల్డు ప్రాంతాల్లో ఉన్న 1/70 చట్టంను పకడ్బందీగా అమలు చేయకపోవడం వల్ల షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజనేతరుల వలసలు అధికమై షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఉన్న ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలపైన వారి ఆచార వ్యవహారాలపైన గిరిజనేతరుల ఆజమాయిషి ఉండడం వల్ల వారి యొక్క సాంప్రదాయాలు విచ్ఛన్నం అవుతున్నాయి. ఆదివాసులకు అడవులకు మధ్య చాలా అన్యోన్యమైన సంబంధం ఉంటుంది. వారి అవసరాల కోసం అడవిపైనే ఆధారపడటం అడవిని సంరక్షించే ఆదివాసులు నేడు కొన్ని సంస్థలు అక్కడున్న కల్వపైన అటవి నిక్షేపాలపైన కన్నువేసి ఆదివాసులను అడవి నుండి దూరం చేస్తున్నాయి. ఇలాంటి చర్యల వల్ల ఆదివాసులలో ఉన్న కొన్ని తెగలు కనుమరుగు అవుతున్నాయి. ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలు వారి చుట్టు ఉన్న ప్రకృతికి అనుబంధంగా మమేకమై ఉంటాయి. వారి యొక్క ఆటలు, పాటలు,నృత్యాలు, పెండ్లీలు, ఆచారాలు అన్ని కూడా ప్రకృతితో అవినాభావావ సంబంధం కలిగి ఉంటాయి. ఆదివాసులు ధరించే వస్త్రాధారణ, వారు నృత్యాలలో ధరించే వస్తువులు, వాయిద్యాలు అన్ని కూడా అడవుల నుండే సేకరిస్తారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గోండ్ తెగవారు చేసే గుస్సాడి నృత్యం,ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఉన్న ఆదివాసులు చేసే కోయనృత్యం, విశాఖమాన్యం ప్రాంతంలో దింసా నృత్యం. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్నటువంటి చెంచులు చేసే నృత్యాలు అన్ని కూడా వారి జీవన విధానానికి అనుగుణంగా ఉంటాయి. ఇలాంటి ఆదివాసి నృత్యాలను టూరిజాల పేరిటవారి కళలను దోచుకోబడుతున్నాయి. పాటు ఆదివాసులు జీవిస్తున్న వారి ప్రాంతం పైన వారికే సర్వ అధికారులు సర్వాధికారాలు ఉండేటట్లు, చట్టాలు తీసుకువచ్చి వాటిని పూర్తి స్థాయిలో అమలయ్యే విధంగా చూడాలి. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఉన్నటువంటి ఐటీడీఏల ద్వారా ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు, భాషా మరియు జీవన స్థితిగతులపైన ఎప్పటికప్పుడు అధ్యాయనం చేస్తూ ఈ అంశాలపైన ఆదివాసి యువతకు శిక్షణ ఇస్తూ భావితరాలకు అందించేటట్లు చొరవ చూపాలి.

# ఎమ్మెల్యే రేసులో భైంసా మార్కెట్ కమిటి చైర్మెన్ రాజేష్‌బాబు..?

**- సీనియర్లకు టికెట్లు ఇవ్వద్దంటూ కార్యకర్తల అధిష్టానానికి వినతి**

**- అధికార పార్టీలో అయోమయం**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** ముధోల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బరిలో భైంసా మార్కెట్ కమిటి చైర్మెన్ రాజేష్‌బాబు ఉన్నారు. ఆయన చేస్తున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రజలు ఆయనవెంటే ఉంటున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డికి వ్యతిరేకంగా అధికార పార్టీకి చెందిన నాయకులు కేటీఆర్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు కొత్తవారికి అవకాశం కల్పించాలని కొందరు బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధికార పార్టీ అధినేతకు సూచించడంతో ముధోల్ నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితి అయోమయంలో పడింది. స్థానిక ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి వ్యతిరేకంగా కొందరు పోతుంటే మరికొందరు సీనియర్లకు టికెట్లు ఇవ్వద్దంటూ అధికార పార్టీకి చెందినవారు కేసీఆర్‌కు ఫిర్యాదులు చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో టీఆర్ఎస్ పార్టీ తరపున బలమైన నాయకుడు ఎవరున్నారని అధికార పార్టీ దృష్టి సారించినట్లు తెలుస్తుంది. ఇప్పటికే టీఆర్ఎస్ పార్టీ సర్వేలు ముమ్మరం చేయడంతో భైంసా మార్కెట్ కమిటి చైర్మెన్ రాజేష్‌బాబు సర్వేలలో రెండోస్థానం ఉన్నట్లు సమాచారం .గతంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ప్రత్యేక రాష్ట్రం కోసం ఆనాటి నుంచి ఈనాటి వరకు ఉద్యమ నాయకుడిగా పేరు పొందిన రాజేష్‌బాబు అధిష్టానం మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. మాజీ జడ్పి చైర్మెన్ లోలం శ్యాంసుందర్, మాజీ ఎమ్మెల్యే వేణుగోపాలచారి, నారాయణరావు పటేల్ పేర్లు వినిపించిన కార్యకర్తలు, నాయకులు అటువైపు మొగ్గు చూపడం లేదని తెలుస్తుంది. అందుబాటులో ఉండి సేవలు చేసే నాయకుడు కవాలనే ఆలోచనలో పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు సూచిస్తున్నట్లు తెలుస్తోంది. ముధోల్ నియోజకవర్గంలో రాజేష్‌బాబు ఎప్పుడు అందుబాటులో ఉంటూ కార్యకర్తలకు సమయానుకూలంగా సేవలు చేస్తున్నారని ఆయనకు టికెట్ ఇస్తే అధికార పార్టీ మళ్లీ విజయం ఖాయమని తెలుస్తుంది. స్థానిక ఎమ్మెల్యే నాయకులను కార్యకర్తలను కనీసం పట్టించుకోవడం లేదనే ప్రచారం ఉండడంతో పాటు అధిష్టానానికి పూర్తిస్థాయిలో నియోజకవర్గంకు సంబంధించిన రిపోర్టు తీసుకున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో ముధోల్ నియోజకవర్గంలో ప్రస్తుతానికి ప్రజలలో అందుబాటులో ఉండే నాయకుడు ఎవరు అనేది కరిష్మా ఎవరికి ఉందని కేసీఆర్ సర్వేలలో మొదలుపెట్టారట. రాజేష్‌బాబుకు ఈసారి ఎమ్మెల్యే టికెట్ వచ్చే అవకాశాలు లేకపోలేదు. ప్రజలలో ఎప్పుడు అందుబాటులో ఉంటున్న వారికి టికెట్ ఇవ్వాలని అధికార పార్టీ సర్వేలలో తేలిందని తెలుస్తుంది. అధికార పార్టీలో మొదలు నియోజకవర్గంలో టికెట్ ఎవరికి వస్తదో మరి అని టిఆర్ఎస్ కార్యకర్తల్లో కన్ఫ్యూజన్ నెలకొంది. ఇటు రాజేష్‌బాబు లేదా విఠల్‌రెడ్డి లేక లోలం శ్యాంసుందర్ అని కార్యకర్తల్లో చర్చలు జరుగుతున్నాయి. కానీ ఎప్పుడు అందుబాటులో ఉన్న రాజేష్‌బాబుకి టికెట్ ఇవ్వాలని మెజార్టీ కార్యకర్తలు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది.

# రాజు ముదిరాజ్‌ను హత్యచేసిన హంతకులను వెంటనే అరెస్ట్ చేయాలి



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** మండలంలోని న్యూసాంగ్వీ గ్రామం ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన యువకుడు గుర్రం రాజు ముదిరాజ్‌ను పాశవికంగా హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన దుండగులను వెంటనే అరెస్ట్‌చేసి కఠినంగా శిక్షించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొజ్జ నారాయణ ముదిరాజ్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు శివయ్య ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు బోండ్ల గంగాధర్ ముదిరాజ్, మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి భూషి శైలజ ముదిరాజ్, మామడ మండల అధ్యక్షులు సల్లం శేఖర్ ముదిరాజ్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం రోజు వారు మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తమ కుమారుడిని ఫోన్ ద్వారా పిలిపించుకున్న భీమవ్వ తన మరిది భావలతో కలిసి హత్య చేయించిందని వెల్లడించారు. దీనిపై పోలీసులు తమకు ఏమీ తెలియనట్లుగా వ్యవహరిస్తూ హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించి నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్నారని కన్నీంటి పర్యంతమయ్యారు. ఈసందర్భంగా ముదిరాజ్ మహాసభ నేతలు మాట్లాడుతూ దుబాయిలో జీవనోపాధి సాగిస్తూ ఇటీవలే గ్రామానికి వచ్చిన గుర్రం రాజును వివాహేతర సంబంధం ఉందన్న కారణంతో పథకం ప్రకారం ఇంటికి పిలిపించుకుని చంపి వడేశారని, పూర్తిగా పరిశీలించాల్సిన పోలీసులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, హత్యను తప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నారని ముదిరాజ్ మహాసభ నేతలు ఆరోపించారు. దీనిపై ఆదివారంలోగా ఎలాంటి చర్యలు తీసుకోకుంటే సోమవారం జిల్లా కలెక్టర్‌తో పాటు ఎస్పీలను కలిసి ఆ తర్వాత ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని ఎందుకు పోలీసులు బాధ్యతగా తీసుకుంటలేరని హెచ్చరించారు. గుర్రం రాజు కుటుంబ సభ్యులకు న్యాయం జరిగే వరకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ తీవ్రస్థాయిలో పోరాటాలు చేస్తుందని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ మహాసభ నేతలు హెచ్చరించారు.

## ఛలో కొరుట్ల సభను విజయవంతం చేయండి

**ఖానాపూర్, ప్రభాతవార్త :**



ప్రభుత్వం పద్మశాలీలను చిన్నచూపు చూస్తుందని, విస్మరిస్తే ఊరుకునేది లేదని జగిత్యాల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ సక్కారాం శ్రీనివాస్‌లు హెచ్చరించారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని శివభక్త మార్కండేయ ఆలయ ప్రాంగణంలో మంగళవారం పద్మశాలి ఛలో కొరుట్ల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13న ఛలో కొరుట్లలో రాష్ట్రస్థాయి పద్మశాలి రాజకీయ యుద్ధభేరి, ఆత్మగౌరవ సభ నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్రం నుంచి అందరు తరలిరావాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికార సాధన కొరకు అందరు ఐక్యతగా ఉండాలని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు రాజకీయ పార్టీలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జెమిని ఆనంద్, రాజు, సక్కారం శ్రీనివాస్, అల్వాల శ్రీనివాస్, బిల్ల శంకర్, కట్టెకోల నర్సయ్య, గడుదాసు రవి, బోగు కిషన్, అబ్కారీ నర్సయ్య, జోగు రాజేశ్వర్, గంగాధర్, భీమేష్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## తండాలను అభివృద్ధి చేస్తా



**ఖానాపూర్, ప్రభాతవార్త :** ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఖానాపూర్ మండలంలోని సింగాపూర్, రాజురా, ఇతర గ్రామాల్లో మంగళవారం రోజు జాన్సన్ నాయక్ పర్యటించారు. ఇందులో భాగంగా సింగాపూర్ గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం సింగాపూర్‌లోని పెద్దమ్మతల్లి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాజురా గ్రామానికి వెళ్లగానే పెద్ద ఎత్తున గ్రామస్తులు జాన్సన్ నాయక్‌కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ ప్రజలతో మాట్లాడి వారి కష్టాలను తెలుసుకుంటూ పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థికంగా ఆపదలో ఇబ్బంది ఉన్న వారికి ఆర్థిక సహాయం అందజేశారు.

**బీఆర్ఎస్‌లో యువకుల చేరికలు :**

భుక్యా జాన్సన్ నాయక్ నాయకత్వానికి ఆకర్షితులై రాజురా, చందునాయక్ తాండ, బావాపూర్(ఆర్) దాస్ నాయక్ తాండాలలోని పదుల సంఖ్యలో యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరి, జాన్సన్ నాయక్ బలోపేతానికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, జాన్సన్ నాయక్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ వార్త

## కుభీర్‌లోని తెగిపోయిన డోడర్న చెరువును పరిశీలించిన రామారావు పటేల్



**కుభీర్, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఏర్పడ్డ వరదలతో ధ్వంసం కాబడి కోతకు గురై తెగిపోయిన కుభీర్ మండలంలోని డోడర్న చెరువుకట్టను మంగళవారం రోజు స్థానిక రైతులతో బీజేపీ నేత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవార్ రామారావు పటేల్ పరిశీలించారు. చాలా సంవత్సరాలుగా చెరువుకట్ట ఎత్తు పెంచాలని, నీటి నిలువ చూసి అధిక నీరు బయటకు పోయేందుకు కుడివైపు నూతనంగా అలుగు నిర్మించాలని ఎమ్మెల్యేకు విన్నవించినా తొమ్మిది సంవత్సరాలుగా పట్టించుకోకపోవడం, ప్రస్తుతం కూడా సందర్శించి స్పందించకపోవడం ఆయన చేతకాని తనానికి నిదర్శనమని అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా చెరువు వెనుకభాగం ద్వారా వర్షపు నీరు అదిమిపట్టి చెరువుకట్ట కోతకు గురై నీరు పంట పొలాల ద్వారా ప్రవహించి వందల ఎకరాల్లో పత్తి,సోయా, పంటలు తీవ్రంగా నష్టం వాటిల్లిందని రైతులు గిరి హన్మాండ్లు, జీవన్, బోయిడి రాజేశ్వర్, తానూర్ పోతన్న, రామారావుతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టినా పంటనష్టాన్ని అంచనా వేయడంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని పంటల పరిశీలనకు వచ్చిన పవార్ రామారావు పటేల్‌తో వాపోయారు. వెంటనే ఆయన ఇరిగేషన్ అధికారికి ఫోన్‌చేసి రైతుల ముందే తెగిపోయిన చెరువును సందర్శించాలని, అధిక నీరు బయటకు పోయేందుకు కుడివైపు తూము నిర్మాణానికి అంచనావేసి ప్రభుత్వానికి నివేదికలు పంపించాలన్నారు. వీలైనంత త్వరగా సర్వేచేసి ప్రారంభిస్తామని తెలిపారన్నారు. నియోజకవర్గంలో చెరువులు తెగి తీవ్ర స్థాయిలో పంట నష్టం ఆస్తినష్టం జరుగుతున్నా స్థానిక శాసన సభ్యుడు పట్టించుకోకపోవడం చాలా దారుణమని ఇకనైనా వీలైనంత త్వరగా నష్టపోయిన బాధితులందరినీ ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట మీర్జాపూర్ ఎంపిటిసి రజాక్, ప్యాట లక్ష్మణ్, గులాబ్ నాయక్, గుంటూరు శంకర్, సాయినాథ్, జావిద్‌ఖాన్, నాగేందర్, సతీష్, పార్ది శంకర్, రాజు, గడ్డం అనిల్‌లు ఉన్నారు.

## కోతుల బెడద నుంచి కాపాడాలని కోరుతున్న ప్రజలు



**కడెం, ప్రభాతవార్త :** కడెం మండలంలోని పలు గ్రామాలలో కోతులు విచ్చల విడిగా తిరుగుతున్నాయని గ్రామస్తులు అంటున్నారు. అయితే మండలంలోని మాసాయిపేట్ నుంచి నచ్చన్ ఎల్లాపూర్ ఎక్స్ రోడ్డు వరకు కాలినడకన వచ్చే వారికి దారి మధ్యలో సుమారుగా వందల సంఖ్యలో కోతులు ఉండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా తయారైందని ప్రయాణీకులు పేర్కొంటున్నారు. కావున ప్రభుత్వ అధికారులు, సర్పంచ్‌లు, నాయకులు స్పందించి కోతుల సమస్య నుంచి కాపాడేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మంచిర్యాల వార్త

# ప్రైవేట్ విద్యాసంస్థల నుండి రానున్న ఎన్నికలలో మంచిర్యాల నియోజకవర్గం నుండి బీసీ అభ్యర్థిగా రాపోలు విష్ణువర్ధన్ రావు



**మంచిర్యాల, ప్రభాతవార్త**

అత్యధిక బీసీ జనాభా ఉన్న మన మంచిర్యాల నియోజకవర్గంలో ఈసారి బీసీలకు అసెంబ్లీ సీటు ఇచ్చేందుకు అన్ని రాజకీయ పార్టీలు పావులు కదుపుతున్న నేపథ్యంలో విద్యాసంస్థల నుండి బీసీ సామాజిక వర్గానికి చెందినవాడు, ప్రైవేట్ పాఠశాలల సంఘం ట్రస్మా జిల్లా అధ్యక్షులు ప్రైవేట్ విద్యాసంస్థల జేఏసీ జిల్లా కన్వీనర్ రాపోలు విష్ణువర్దన్ రావుకి అవకాశం కల్పించాలని తెలంగాణ మహుజన విద్యావంతుల వేదిక నాయకులు కస్తూరి పద్మచరణ్, మద్దెర శ్రీనివాస్, ఉదారి చంద్రమోహన్ గౌడ్, దామెర్ల సిద్దయ్య, ఉస్మాన్ పాషాలు ఐబీ గెస్టుహౌస్‌లో ప్రెస్‌మీట్ పెట్టి ఒక ప్రకటన కోరారు. రాపోలు విష్ణువర్ధన్ రావు సుమారు మూడు దశాబ్దాలుగా విద్యారంగంలో ఉండి ఓ ప్రైవేట్ విద్యాసంస్థను నిర్వహిస్తున్నారని, యువకులు, విద్యావంతులు, మేధావులు ఎన్నికల బరిలో నిలిచి గెలిచిన్నప్పుడే మార్పు సాధ్యమని నమ్మిన వ్యక్తిగా, గత 25సంవత్సరాలుగా పలు ప్రైవేట్ డిగ్రీ జూనియర్ కళాశాలలో వివిధ పాఠవాలలో పనిచేసి కొన్ని వేల మంది విద్యార్థులు వారి కుటుంబ అభిమానం పొందిన వ్యక్తిగా, సింగరేణి కార్మిక కుటుంబం నుండి వచ్చినందున కార్మికుల కష్టసుఖాలు గురించి అవగాహన కలిగిన వ్యక్తిగా స్థానికుడు కావడం వలన రాపోలు విష్ణువర్ధన్ రావుకు అవకాశం కల్పించాలని వారు కోరారు. గతంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రైవేట్ లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షునిగా పనిచేశారని, ప్రైవేటు జూనియర్ కళాశాలల సంఘం జిల్లా అధ్యక్షుడిగా కూడా పనిచేసిన అనుభవం ఉందని, ప్రస్తుతం ప్రైవేట్ విద్యాసంస్థల జేఏసీ జిల్లా కన్వీనర్‌గా కొనసాగుతున్నారని, అదేవిధంగా అనేక సంఘాలకు అధ్యక్షులుగా కూడా ఉన్నారని వారు అన్నారు. క్రీడీ రంగంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా, జిల్లా చెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఉన్నారు. నిరంతరం విద్యారంగ సమస్యల పై పోరాడే వ్యక్తిగా మంచి పేరు ఉందని, కరోనా విపత్తు కాలంలో జిల్లాలో సుమారు ఐదువేల మంది ప్రైవేట్ ఉపాధ్యాయులకు, డ్రైవర్లకు, ఆయాలకు ఇతర బోధనేతర సిబ్బందికి నిత్యావసర సరుకులు పంచి వారికి చేదోడు వాదోడుగా నిలిచారని అన్నారు. 2018 అసెంబ్లీ ఎలక్షన్లలో తమ పార్టీ తరుపున నిలిపేందుకు ఆమ్‌ఆద్మీ పార్టీ ప్రయత్నించినట్లు వారు తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో విష్ణువర్ధన్ రావుకు టికెట్ ఇస్తే చాలు కాలం నుండి విద్యారంగంలో ఉండడం వలన విద్యార్థుల కుటుంబ సభ్యుల ఓట్లు, సింగరేణి కార్మిక కుటుంబం నుండి రావడం 40 సంవత్సరాల నుండి ఇక్కడే జీవించడం వలన కార్మికులు వారి కుటుంబ సభ్యల ఓట్లు, యువత ఓట్లు బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడం వలన బీసీ ఓట్లు క్రీడా రంగంతో అనుబంధం ఉండటం వలన క్రీడాకారుల ఓట్లు కూడా వస్తాయని వారు తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని కేజి టు పీజీ విద్యాసంస్థల అధినేతలు, ఉపాధ్యాయులు అందరూ కలిసి విద్యాసంస్థల నుండి బీసీ సామాజిక వర్గానికి చెందిన వాడు, కోల్‌బెల్ట్ వాసి, విద్యావంతుడు విష్ణువర్ధన్ రావుకు టికెట్ ఇస్తే విద్యాసంస్థల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, మేమందరం కలిసి తిరిగి గెలిపించుకుంటామని ఒక మెమొరాండం తయారు చేశామని త్వరలో అన్ని రాజకీయ పార్టీలను కలిసి రాపోలు విష్ణువర్ధన్ రావుకు టికెట్ ఇవ్వాలని కోరుతున్నామని తెలిపారు. ఒక వేళ ఏ పార్టీ ముందుకు రాకపోయినా మేమందరం ప్రజలు, మేధావులు, విద్యావంతులు, బీసీ సంఘాల మద్దతోలో ఇండిపెండెంట్‌గా నిలబెడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ విద్యాసంస్థల జేఏసి జిల్లా కన్వీనర్ రాపోలు విష్ణువర్ధన్ రావు, ప్రైవేట్ విద్యాసంస్థలు జేఏసీ కో కన్వీనర్ తెలంగాణ బహుజన విద్యావంత వేదిక నాయకులు డాక్టర్ ఉదారి చంద్రమోహన్‌గౌడన, ట్రాస్మ రాష్ట్ర ఉపాధ్యక్షులు కస్తూరి పద్మచరణ్, దామెర్ల సిద్దయ్య, డిగ్రా కళాశాలల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.రమణ, ట్రస్మా నస్పూర్ మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, అప్పని తిరుపతి, దండేపల్లి మండల అధ్యక్షుడు బొలిశెట్టి లక్ష్మీనారాయణ, మందమర్రి మండల అధ్యక్షుడు పోలు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి ఉప్పలయ్య. బెల్లంపల్లి మండల అధ్యక్షుడు రాజలింగు, ట్రస్మా మంచిర్యాల పట్టణ అధ్యక్షులు తెలంగాణ విద్యావంతుల వేదిక మైనార్టీ సెల్ నాయకులు ఉస్మాన్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ విక్రమ్ రావు, జుల్ఫికర్ అహ్మద్, రమేషన, జిల్లా స్పోర్ట్స్ సెక్రటరీ పెంచాల శ్రీధర్ జిల్లా నాయకుల శేఖర్, మోహన్ వర్మ, సాదిక్, ఉపాధ్యాయులు ప్రశాంత్, వేణు, తిరుపతి పాల్గొన్నారు.

## కన్వేయన్స్ వెహికల్స్, కోల్ ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్ట్ డ్రైవర్లకు సత్వరమే సీఎంపిఎఫ్ ఖాతా తెరవాలి



**నస్పూర్, ప్రభాతవార్త**

శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని కన్వేయన్స్ వెహికల్స్, కోల్ ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్ట్ డ్రైవర్లకు సత్వరమే సీఎంపిఎఫ్ ఖాతా తెరవాలని శ్రీరాంపూర్ ఎస్‌వోటు జీయం కె.రఘు కుమార్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం జీయం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏరియాలోని కన్వేయన్స్ వెహికల్ డ్రైవర్లకు సీఎంపిఎఫ్ ఖాతాలకు సంబంధించిన పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. డీజీయం(పర్సనల్) పి.అరవింద రావు మాట్లాడుతూ సీఎంపీఎఫ్ ఖాతాలను తెరవాలని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయని, సీఎంపీఎఫ్ ఖాతా ద్వారా కలిగే ప్రయోజనాలు, ప్రాముఖ్యతను కన్వేయన్స్ వెహికల్స్ కాంట్రాక్టర్లు, డ్రైవర్లకు అర్థమయ్యేలా వివరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పెన్షన్ పొందుతున్న ఉద్యోగులు వారి పెన్షన్ ఖాతాలను ఫార్మర్ లేదా సర్వైవర్ ఖాతాలుగా మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్లు వి.దేవేందర్ రెడ్డి, పాలకుర్తి రాజు, సంక్షేమ అధికారులు సునీల్, రణదీప్ గౌడ్, శంకర్, గౌస్ పాషా, సంతన్, అజ్మీరా రమేష్, అన్ని గనుల విభాగాల పిఓఏలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామార్థ్యాలను పెంపోదించాలి

### ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి ఎస్ రాము

**తిర్యాని,ప్రభాతవార్త;**

విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామార్థ్యాలను పెంపోందించేదుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి ఎస్ రాము కోరారు.తిర్యాని మండల కేంద్రంలోని స్థానిక జెడ్పి పాఠశాల కాంప్లేక్స్ సముదాయంలో ఈ నెల 3నుండి ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ శిక్షణ తరగతులు మంగళవారంతో ముగిశాయి.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి ఎస్ రాము మాట్లాడుతూ విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామార్థ్యాల పెంపుకోసం ఉపాధ్యాయులకు ఆరు రోజుల పాటు శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందన్నారు.ఉపాధ్యాయులు ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులకు బోధనోపకరణాలతో విద్యను అందించాలన్నారు.ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ద వహించాలని వారికి నాణ్యమైన విద్యను అందించాలని ఆయన కోరారు.కాగా ఈ శిక్షణ తరగతులను విజయవంతంగా నిర్వహించిన రిసోర్స్ పర్సన్‌లను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌లు ప్రశాంత్ కుమార్,సునీల్ కుమార్,భరత్ చంద్ర యాదవ్,రజినికాంత్,ఉపాధ్యాయులు పాల్గోన్నారు.




## టీసీ ఇవ్వలేదని విద్యార్థి తండ్రి ఆత్మహత్య యత్నం

**నస్పూర్, ప్రభాతవార్త**



నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని డాన్ స్కూల్ యాజమాన్యం ఒత్తిడి తట్టుకోలేక ఒక విద్యార్థి తండ్రి ఆత్మహత్యాయత్నం చేశాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నర్సయ్య తన కుమారుడు హర్షవర్ధన్‌ను 1,2 తరగతులు డాన్‌స్కూల్‌లో చదివించాడని, ఇతర కారణాల దృష్ట్యా వేరే స్కూల్‌కు పంపండంతో డాన్‌స్కూల్ నుండి టీసీ అడగగా 20వేల రూపాయలు చెల్లించాలని, బకాయి ఫీజు చెల్లిస్తేనే టీసీ ఇస్తానని డాన్ స్కూల్ యాజమాన్యం తెలపడంతో పది రోజుల నుంచి స్కూల్ చుట్టూ తిరిగి తిరిగి విసుగు చెందిన నర్సయ్య పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడని తెలిపారు. డాన్‌స్కూల్‌కు గ్రౌండ్ లేదు, తగిన వసతులు, అర్హత గల టీచర్స్ లేరని స్కూల్‌ను సీజ్ చేయాలని విద్యార్థి సంఘాల డిమాండ్ చేస్తున్నాయి. ప్రైవేటు పాఠశాలల పై విద్యాశాఖ అధికారుల సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని పలువురు అంటున్నారు.

## తిమ్మాపూర్ పాఠశాలలో వైద్య శిబిరం

**జన్నారం జనసముద్రం, ప్రభాతవార్త**



జన్నారం మండలం తిమ్మాపూర్ గ్రామంలోని పాఠశాలలో మంగళ వారం రోజున వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, రక్తపరాక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగింది. కండ్ల కలకతో బాధపడే విద్యార్థులకు ఐ డ్రాప్స్ ఇవ్వడం జరిగింది. ఆగస్టు 10 నుంచి జరిగే ఎండిఏ కార్యక్రమం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో (ఎమ్ఎల్‌హెచ్‌పి) సందీప్, సూపర్‌వైజర్‌లు పోసాని, రాంబాబు, ఆరోగ్య కార్యకర్తలు కొల్లూరు కమలాకర్, అపరంజి, పాఠశాల ప్రధానోపాధ్యా యులు శ్రీనివాస రావు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్లకు మరమ్మత్తులను చేపట్టాలి

**తిర్యాని,ప్రభాతవార్త;**

తిర్యాని మండలంలోని రోడ్లకు సకాలంలో మరమ్మత్తులు చేపట్టక పోతుండడంతో మండల ప్రజలు ఎన్నో అవస్థలకు గురవుతున్నారని కుంరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆదివాసీ సేన జిల్లా అధ్యక్షులు కోట్నాక గణపతి పేర్కొన్నారు.మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిర్యాని మండలంలోని పంగిడి మాదర నుండి లింగాపూర్‌కు వెళ్ళే రోడ్డు పూర్తిగా చెడిపోయి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు మరమ్మత్తులు చేపట్టక పోవడంతో రోడ్డంతా కంకర తేలి గుంతల మయమై పోవడంతో కనీసం ద్విచక్రవాహనాలు వెళ్ళలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డు పరిస్థితి ఇలా ఉండడంతో అత్యవసర సమయాల్లో అంబులెన్స్ రాలేని పరిస్థితులు నెలకొనడంతో గర్బిణి స్త్రీలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే వర్షాకాలంలో ఈ రోడ్డు పోడవునా ఉన్నా చాలా ఆదివాసీ గ్రామాలు బాహ్య ప్రపంచానికి దూరంగా ఉంటున్నాయని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆదివాసీ సేన మండల అధ్యక్షులు మడావి వెంకట్ రావు,నాయకులు ఆత్రం చిత్రు,కోట్నాక దస్రు,కోర్వేత మారుతి,కోర్వేత దేవు,తదితరులు పాల్గోన్నారు.

# కార్మికుల బకాయిలు చెల్లించాలని బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా

**కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లును జేకే పేపర్ మిల్లు యాజమాన్యం స్వాధీన పర్చుకుని సంవత్సరాలు గడుస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతన బకాయిలను ఇప్పటికి చెల్లించడం లేదని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జేకే పేపర్ మిల్లు స్టాప్‌గేట్ ఎదుట ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దీక్షను నిర్వహించారు. ఈ సందర్బంగా భాజపా జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లా డుతూ జేకే పేపర్ మిల్లు యాజమాన్యం చేస్తున్న మొండి వైఖరి వీడాలని,గతంలో పనిచేసిన 250 మంది పర్మినెంట్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని 1500 మంది కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకొని వారికి రావల్సిన బకాయిలను యాజమాన్యం వెంటనే చెల్లించాలని భాజపా తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలొన్న భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ పర్మినెంట్ కార్మికులను వెంటనే విధుల్లోకి యాజమాన్యం తీసుకోవాలని కాంట్రాక్టు కార్మికులకు రావల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని కార్మికుల



పక్షాన రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని ప్రదర్శిస్తున్నదని ఈ సందర్బంగా అన్నారు. ఈ దీక్షలోబీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజ్మీర ఆత్మారాం నాయక్, బీఎంఎస్ నాయకులు కల్లోల భట్టాచార్య, అసెంబ్లీ కన్వీనర్ బీరభద్రచారి, పట్టణ అధ్యక్షుడు సిందం శ్రీనివాస్, బీజేపి నాయకులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు, కార్మికల కుటుంబాలకు చెందిని మహిళలు సైతం ఈ దీక్షలో పాల్గొన్నారు.

## ప్రజా గాయకుడు మరణం సమాజానికి తీరని లోడు

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**

ప్రజా గాయకుడు కామ్రేడ్ గద్దర్ మరణం సమాజానికి తీరని లోడు అని వివిధ సంఘాల నాయకులు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో డీవైఎఫ్ఐ కేవిపిఎస్ సంఘాల ఆధ్వర్యంలో ప్రజా గాయకుడికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువతరానికి గద్దర్ ఒక ఆదర్శమని ఆయన ప్రజా గొంతుకై ఎన్నెన్నో పాటలు పాడి ప్రజలను సంఘటితం చేసి అనేక పోరాటాలలో పాల్గొని ప్రజల్లో విప్లవ చైతన్యం తెచ్చిన మహావీరుడని కొనియాడారు. పొడుస్తున్న పొద్దు అస్తమించడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆశయాలను నేటి యువత




కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడసిఎల కార్తిక్, కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గేడం టికనంద్, జిల్లా ఉపాధ్యాక్షుడు దుర్గం నిఖిల్, కిరణ్ పాల్గొన్నారు.

## అన్నదాన సత్రం సేవలో పాల్గొన్న రాజస్థాన్ మహిళలు

**కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా కోనేరు ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న అన్నదాన సత్రంలో రాజస్థాన్ మహిళా మండలి సభ్యులు మంగళవారం సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నిత్యాన్నదాన సత్రంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ఎంతో మహోత్తరమైన కార్యక్రమని శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా కమిటి సభ్యుల నిర్ణయం మేరకు ఒక్కరోజు భోజనం ఖర్చులు చెల్లిస్తూ అన్నదాన సత్రంలో కమిటి, మహిళల ఆధ్వర్యంలో వడ్డన చేయాలనే ఉద్దేశ్యంతో ఒక్కరోజు అన్నదానాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**కాగజ్‌నగర్, ప్రభాతవార్త :**



పట్టణంలోని పెట్రోల్‌పంప్ ఏరియాలో గల ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కంటి వైద్య శిబిరంలో 24 మందికి పరీక్షలు నిర్వహించగా వీరిలో 14 మందికి ఆపరేషన్ ఆవసరమని వారికి విడతల వారిగా ఆపరేషన్‌లను నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్బంగా ఫౌండేషన్ అధ్యక్షుడు హరీష్‌బాబు మాట్లడుతూ మంగళవారం నిర్వహించే వైద్య శిబిరంలో కంటి శుక్లాలు ఉన్న వారు, కంటి చూపు మందకించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## కొనసాగుతున్న మద్యం టెండర్లు

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**



జిల్లాలోని 32 మద్యం షాపులకు గాను టెండర్ ప్రక్రియ కొనసాగుతున్నది. ఈనెల 4వ తదేఈ నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కాగా 8వ తేదీ వరకు మొత్తం 5 దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి జ్యోతి కిరణ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. లారీ పద్దతిలో షాపులు కేటాయించనున్న నేపథ్యంలో పెద్ద మొత్తంలో దరఖాస్తులు వస్తాయని ఆశిస్తున్నట్లు సీఐ మోసీన్ అలీ తెలిపారు. పట్టణంలోని రైస్ మిల్లర్లు, వర్తక, వాణిజ్య సంఘం, రియల్ ఎస్టేటన వ్యాపారులతో సమావేశం సమావేశం ఏర్పాటు చేసి టెండర్ ప్రక్రియ విధి విధానాలను వివరించినట్లు తెలిపారు. టెండర్‌లో పాల్గొనడానికి ఉత్సాహవంతులు సకాలంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. మంగళవారం వరకు మద్యం దుకాణాలకు వచ్చిన అప్లికేషన్‌లను పరిశీలిస్తే , ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలో 3, కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలో 2 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

## మంత్రి కేటిఆర్‌కు రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం నాయకుల ఘన సన్మానం

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**



రాజన్న ఆలయంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభానికి విచ్చేసిన మంత్రి కేటిఆర్‌కు ఆలయ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు సిరిగిరి శ్రీరాములు, టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉపాధ్యాయుల చంద్ర శేఖర్, ఎడ్ల శివ తదితరులు శాలువాతో సత్కరించారు.

కుమురంభీం ఆసిఫాబాద్
వార్త

## కెరమెరి మండలంలో పర్యటించిన అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ

**కెరమెరి, ప్రభాతవార్త :**



కెరమెరి మండలంలో సోమవారం అడిషన్ కలెక్టర్ దీపక్ తివారి పర్యటించారు. మండలంలో కొరారి, మోడీ, ఝరి,సాకడ, గోందు గ్రామ పంచాయతీ భవనాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మన ఊరు మనబడి పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ పాఠశాలలను సందర్శించారు. చిన్నారులకు పౌష్టిక ఆహారం ప్రతీ రోజు అందే విధంగా చూడాలని కోరారు. మోడీ గ్రామ పంచాయతీలో సెగ్రిగేషన్‌ను పరిశీలించారు. వారి వెంట కెరమెరి మండల ఎంపీపీ మోతిరామ్, ఎంపీడీఓ మహేందర్, ఎంపీఓ సుదర్శన్, స్థానిక సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కెరమెరి ఎస్ఐ గుంపుల విజయ్

**కెరమెరి, ప్రభాతవార్త :**



కెరమెరి మండలంలోని నగొల్గొంది గ్రామంలో సోమవారం చనిపోయిన సిడం రాజు కుటుంబన్నీ పరామర్శించి ఎస్ఐ గుంపులు విజయ్ వారి బాగోగులు తెలుసుకొని వారి కుటుంబానికి నెలకు సరిపడే నిత్యావసర సరుకులు ఇవ్వడం జరిగింది. అదే విధంగా రైతు భీమా ఆరోగ్య భీమా పథకంపై అవగాహన కలిపించి అందరూ ఆరోగ్య భీమా పమాద భీమాలు చేసుకోవాలని చెప్పారు.

## దూర విద్యావిధానంలో సార్వత్రిక విద్య...

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టాస్) ద్వారా ఓపెన్ స్కూల్ విధానంలో పదవ తరగతి, ఇంటర్ మీడియెట్ ప్రవేశాలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా 2023-2024 విద్యాసంవత్సరానికి గాను ప్రవేశాలకు సంబంధంచిన పోస్టర్, కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ బడి బయట ఉన్న అర్హులు, వివిధ శాఖలలో ఉన్న కిందిస్థాయి ఉద్యోగులు, అర్హతగలిగిన వారందరూ వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో వేములవాడ, బాల్‌రాజుపల్లి, కొదురుపాక, ఎల్లారెడ్డిపేట, స్టడీ సెంటర్‌లో ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు. ఈ నెల 10వ తేదీ వరకు ఎలాంటి అపరాద రుసుము లేకుండా ఆ తర్వాత ఫైన్‌తో ఈ నెల 31వ తేదీ వరకు ప్రవేశాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ చలువాజీ నాగేశ్వర్‌రావు, జిల్లా పరీక్షల కార్యదర్శి ఆజీమ్, కార్యాలయం కోఆర్డినేటర్ శైలజ పాల్గొన్నారు.

# ఆదివాసులను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

**-గ్రామాల్లోకి వస్తే బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించండి - బోథ్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడే గజేందర్**



**బోథ్, ప్రభాతవార్త:**
ఆదివాసులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందని బోథ్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడే గజేందర్ ఆరోపించారు. మంగళవారం మండలంలోని గొల్లాపూర్, పార్డి(బి) గ్రామాల్లో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా బోథ్ నియోజక వర్గ నాయకులు ఆడే గజేందర్ మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ ఆదివాసులను మోసం చేసిందని, ఐదు ఎకరాల పోడు భూములు ఉన్న రైతుకు ఒక ఎకరం రెండు ఎకరాలు పట్టా మాత్రమే ఇచ్చిందని, ఆదికూడా వంశపర్యాయంగా కాకుండా తదనంతరం గవర్నమెంట్ ఆధీనంలోకి పోయే విధంగా చట్టం చేశారని విమర్శించారు. పేరుకే గిరిజన బంధువు కానీ ఏ ఒక్కరికి కూడా గిరిజన బంధు ఇవ్వడం లేదని, అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్, దళితబంధు, దళితబస్తీ ఈ పథకాలు ఒక్కటి కూడా అమలుకావడం లేదని, బీఆర్ఎస్ నాయకులను తమ ఊర్లలోకి వస్తే ప్రశ్నించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 500 రూపాయలకు సిలిండర్, ఇందిరమ్మ ఇల్లు కోసం ఐదు లక్షల రూపాయలు, ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ, చదువుకునే ఆడబిడ్డలకు ఎలక్ట్రికల్ స్కూటర్, అధికారంలో వచ్చిన మొదటి సంవత్సరంలోనే రెంఎడు లక్ష ఉద్యోగాలు, ఎకరాకు రూ.15వేలు రైతుబంధు అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు పోతారెడ్డి, ప్రధాన కార్యదర్శి బత్తుల రమేశ్, సొనాల పట్టణ అధ్యక్షులు చెట్లపెల్లి అనిల్, సీనియర్ నాయకులు గుడాల శేఖర్, జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి నల్ల అరుణ, మండల అధ్యక్షురాలు అనితబాయి, రాజేష్, విజయ్ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన గజేందర్



**బోథ్, ప్రభాతవార్త:**
మండలంలోని గుర్రాలతండాకు చెందిన చందేల్ ఉదల్‌సింగ్ ఇటీవలే మరణించారు. ఈవిషయం తెలుసుకున్న బోథ్ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకుడు ఆడే గజేందర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే సొనాల గ్రామానికి చెందిన ఊరే రాములు ఆకస్మికంగా మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి కొంత ఆర్థిక సాయాన్ని అందించారు. ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వీరితో పోతారెడ్డి, బత్తుల రమేశ్, అనిల్, శేఖర్ పాల్గొన్నారు.

## యువకులకు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ



**బోథ్, ప్రభాతవార్త:**
మండలంలో మంగళవారం స్థానిక రైతు వేదికలో ఎంపీపీ తుల శ్రీనివాస్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్‌రెడ్డి, ఎంపీడీఓ సుశీల్‌రెడ్డిలు యువకులకు క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఉద్దేశంతో పట్టణాల నుంచి పల్లెల వరకు గ్రామ గ్రామాన క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి యువత క్రీడా నైపుణ్యాన్ని బయటకు తీసుకురావాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ క్రీడా సామాగ్రిని అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలకు కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జీవన్‌రెడ్డి, ఏపీఓ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, యువకులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌ఓను సన్మానించిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

**నేరడిగొండ, ప్రభాతవార్త:**
మండలానికి నూతనంగా వచ్చిన ఎంఆర్‌ఓను మంగళవారం ధర్మ సమాజ్‌పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. మండలంలో ఇండ్ల స్థలాలు పంపిణీ విషయంలో చాలా మంది అర్హుల పేర్లు రాలేదని ఎక్కువ శాతం అనర్హుల పేర్లు మాత్రమే వచ్చాయని, వెంటనే అర్హులను గుర్తించి వారి పేర్లు కూడా వచ్చేలా చేయాలని ఎంఆర్‌ఓకు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల నాయకులు గాజుల శ్రీకాంత్,సుద్దాల లక్ష్మణ్, అంజయ్య, గంగయ్య, సతీష్, కార్తీక్, రాజయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
ఇటీవల బదిలీలో భాగంగా తలమడుగు మండల కేంద్రానికి తహసీల్దార్‌గా రాజ్ మోహన్ పదవీ స్వీకరించడంతో మంగళ వారం తలమడుగు బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంల తహసీల్దార్ శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ తోట వెంకటేష్ జిల్లా నాయకులు కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఉమ్రి సర్పంచ్ గోపాల్, పోచన్న, స్వామిరెడ్డి ఉన్నారు.

## కనువిందు పరుస్తున్న కుచులాపూర్ మినీ పార్క్



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
ప్రకృతి ఒడిలో కుచులాపూర్ మినీ పార్క్ స్థానిక సర్పంచ్ మోహితి ప్రభాదేవరావు చెట్లపై ప్రకృతిపై వారి అభిమానం అంతా ఇంత ఉండదు. తన భుజాలపై వేసుకొని ఎంతగానో ప్రకృతిని ప్రేమించడమే పనిగా పెట్టుకొని ఆ గ్రామంలోని పార్కులో చెట్లు చుట్టు పక్కల గ్రామస్తులను కూడా కనువిందు పరుస్తున్నాయి. చుట్టూ అడవి మధ్యలో పార్కు అటు ఇటు పక్కన చెట్లతో మధ్యలో అందమైన రహదారితో తలమడుగు మండలంలోని కుచులాపూర్ గ్రామ మినీ పార్కు కనువిందు పరుస్తుంది.

## గృహలక్ష్మీ దరఖాస్తు గడువు పెంచాలి




**ఆదిలాబాద్,ప్రభాతవార్త:**
గృహలక్ష్మి దరఖాస్తు గడువు పెంచాలని, అర్హులైన వారందరికీ మంజూరు చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. గృహలక్ష్మి లబ్ధిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరణకు కేవలం మూడు రోజుల గడువు ఇవ్వడం, ఆ గడువు కూడా గురువారంతో ముగిసిపోతుండడంతో అనేక మంది అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికీ చాలా మందికి ఈవిషయం తెలియక దరఖాస్తు కూడా చేసుకోలేదన్నారు. అర్హులైందరికి పథకం అమలయ్యేలా వెసులుబాటు కల్పించాలని సీపీఐఎం ఆదిలాబాద్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఆదిలాబాద్ వార్త

## తపాల కార్యాలయంలో జాతీయ జెండాల విక్రయాలు

**- సబ్ డివిజన్ ఇన్స్‌పెక్టర్ షఫీఉద్దిన్**

**ఖానాపూర్, ప్రభాతవార్త :**
తపాలా శాఖ కార్యాలయంలో ఆజాద్‌కా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రతీ తపాల కార్యాలయంలో జాతీయ జెండాలు విక్రయాలు జరుపుతున్నట్లు తపాల శాఖ నిర్మల్ సబ్ డివిజన్ అధికారి షఫీ ఉద్దిన్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ జెండా కావాల్సిన వారు అందుబాటులో ఉన్న పోస్టాఫీసులో రూ.25 చెల్లించి జాతీయ జెండాను పొందవచ్చు అని ఆయన తెలిపారు. అంతేకాకుండా జాతీయ జెండా కోసం డబ్లుడబ్లుడబ్లు. ఈపోస్టాఫీసు.జివి.ఐఎన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వారి ఇంటికి పోస్ట్‌మెన్ ద్వారా జాతీయ జెండాలను బట్వాడా చేయిస్తామని ఆయన తెలిపారు.

## మరింత అభివృద్ధి పరుస్తాం

**-మొట్టే వెంకటమ్మ కిరణ్‌కుమార్, సర్పంచ్, కజ్జర్ల**

కజ్జర్ల గ్రామం ఇంత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందంటే బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు కృషి వల్లే. వారి మంచి మనసుతో మా గ్రామాన్ని ఎప్పుడు ఓ కంట చూస్తూ అభివృద్ధి పరుస్తున్నారు. మాకు ఎప్పుడు మా గ్రామస్తులు సహకరిస్తూ ఉన్నారు. ఇలా అన్ని విధాల ముందుకు సాగుతున్నాం. మా గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న ఎమ్మెల్యే రాథోడ్ బాపురావుకు గ్రామస్తులందరూ ఎప్పుడు రుణపడి ఉంటాం.

## రిమ్స్‌లో పండ్ల పంపిణీ



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
ఆదిలాబాద్ జిల్లా యువ నాయకుడు మాజీ మంత్రి ప్రస్తుత ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న కుమారుడు జోగు మహేందర్ పుట్టిన రోజు వేడుకలను బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, దుర్గం ట్రస్ట్ ఆధ్వర్యంలో రిమ్స్‌లోని చిల్డ్రన్స్ వార్డులో మంగళవారం పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం కేకును కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. ఈకార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్, చిన్న, అభిలాష్, రాకేష్, ఆజాద్, కృష్ణాలు పాల్గొన్నారు.

## రెండవ ఏఎన్ఎంలను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
రెండవ ఏఎన్ఎంలను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట రెండవ ఏఎన్ఎంలు చేపట్టిన నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ నాయకులు కూచాడి శ్రీహరిరావు మంగళవారం సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 21 సంవత్సరాలుగా పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలను నేటికి పర్మినెంట్ చేయకపోవడం విచారకరమన్నారు. కరోనా సమయంలో ప్రాణాలు ఫణంగా పెట్టి పనిచేసిన ఏఎన్ఎంలను గురించి ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంసజమని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలతో పోల్చుకుంటే వారికి వచ్చే జీతం ఏమాత్రం సరిపోవట్లేదని అన్నారు. ప్రభుత్వం తక్షణమే పరిష్కరించేంత వరకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉంటుందని తెలిపారు.

## జిల్లాలో వ్యవసాయ కమతాల గణన పకడ్బందీగా చేపట్టాలి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

జిల్లాలో వ్యవసాయ కమతాల గణన పకడ్బందీగా చేపట్టాలని అర్థగణాంక శాఖ జేడీ రవీంద్ర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా గణాంక, వ్యవసాయ శాఖల సంయుక్తంగా నిర్వహించిన అవగాహన సదస్సులో జె.డి రవీంధర్, జిల్లా వ్యవసాయ అధికారి, సిపిఓ మల్లికార్జున్, అంజిప్రసాద్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. రైతుల జీవన స్థితిగతులు, కమతాల సమగ్ర స్వభావాన్ని తేల్చే ఈ గణనకు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. 2021-2022కు సంబంధించి 11వ గణన చేస్తున్నట్లు చెప్పారు. క్షేత్రస్థాయిలో ఏఈవోలు ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా రైతుల పేర్లు, భూములు, సాగు వివరాలు, యాంత్రీకరణ, నీటి వసతి, పెట్టుబడి ఖర్చులు ఇలా అన్ని వివరాలు సేకరించాలన్నారు. దీనిని మూడు దశల్లో నిర్వహించాల్సి ఉంటుందని, ఏయే దశలో ఎలాంటి సమాచారం సేకరించాలన్న విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గణాంకాధికారి పి.అశోక్, ఏడిఏలు, ఏవోలు, ఏఈవోలు, ఎంపిఎస్ఓలు పాల్గొన్నారు

## గృహలక్ష్మీ దరఖాస్తు గడువు పెంచాలి

**- ప్రజా సంఘాల నాయకుడు పీక కిరణ్**

కాటారం, ఆగస్టు 8 ప్రభాతవార్తః

నిరుపేదలకు ప్రభుత్వం సొంత స్థలంలో ఇళ్లు నిర్మించుకోవడం కోసం ప్రవేశ పెట్టిన గృహలక్ష్మీ పథకం దరఖాస్తు గడువు పెంచాలని ప్రజా సంఘాల నాయకులు పీక కిరణ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రెండవసారి అధికారంలోకి వస్తే నిరుపేదలకు సొంతిళ్లు నిర్మించుకోవడం కోసం రూ. 5 లక్షలు అందిస్తామని మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. 5 లక్షలకు బదులుగారూ. 3 లక్షలు ఇస్తున్నట్లు చెప్పడం సరికాదన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

**- సంఘం జిల్లా కార్యదర్శి రాజేందర్**

మహముత్తారం, ఆగస్టు 8 ప్రభాతవార్తః

ఈ నెల 9వ తేదీన జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జెండా వద్ద మాట్లాడారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని, ఆదివాసీ మేధావులు, ప్రజలు, కవులు, కళాకారులు, మహిళలు, యువకులు , విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజా సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాపుల విజయ్, పెండరి స్వామి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## గృహ లక్ష్మీ అప్లికేషన్ గడువు పెంచాలి

**- బీఎస్పీ మండల అధ్యక్షులు రాజు**

మహముత్తారం, ఆగస్టు 8 ప్రభాతవార్తః

గృహలక్ష్మీ పథకం దరఖాస్తు గడువు పెంచాలని బీఎస్పీ మండల అధ్యక్షులు రాజు డిమాండ్ చేశారు. మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఏలాంటి ప్రచారం చేయకుండా దరఖాస్తులను ఆహ్వానించడం ఏమిటన్నారు. ఈ నెల 10వ తేదీ వరకు చివరి తేదీ అని, కేవలం ఐదు రోజుల ముందే ప్రకటన ఇవ్వడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. చాలా మంది అర్హులైన వారు దరఖాస్తు చేసుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఈ విషయంలో చొరువ చూపి గడువు పెంచే విధంగా ఆలోచన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

**- టీపీసీపీఎస్ఈయూ జిల్లా అధ్యక్షులు దిల్షాద్**

కాటారం, ఆగస్టు 8 ప్రభాతవార్తః

ఈ నెల 12వ తేదీన హైదరాబాద్‌లో తలపెట్టిన ఉపాధ్యాయుల భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని టీపీసీపీఎస్ఈయూ జిల్లా అధ్యక్షులు దిల్షాద్ పిలుపునిచ్చారు. మంగళవారం అందుకు సంబంధించిన పోస్టర్‌ను ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి.. పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గుట్టు చప్పుడు కాకుండా ఉద్యోగులకు సీపీఎస్‌ని అమలు చేస్తామని లేక ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ మరోమారు మోసపోవద్దంటే ఖచ్చితంగా సమావేశానికి హాజరు కావాలన్నారు.

## గృహలక్ష్మీ దరఖాస్తు గడువు పెంచాలి

**- ప్రజా సంఘాల నాయకుడు పీక కిరణ్**

కాటారం, ఆగస్టు 8 ప్రభాతవార్తః



నిరుపేదలకు ప్రభుత్వం సొంత స్థలంలో ఇళ్లు నిర్మించుకోవడం కోసం ప్రవేశ పెట్టిన గృహలక్ష్మీ పథకం దరఖాస్తు గడువు పెంచాలని ప్రజా సంఘాల నాయకులు పీక కిరణ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రెండవసారి అధికారంలోకి వస్తే నిరుపేదలకు సొంతిళ్లు నిర్మించుకోవడం కోసం రూ. 5 లక్షలు అందిస్తామని మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. 5 లక్షలకు బదులుగారూ. 3 లక్షలు ఇస్తున్నట్లు చెప్పడం సరికాదన్నారు. అలాగే ఏలాంటి ప్రచారం చేయకుండా దరఖాస్తులను ఆహ్వానించడం ఏమిటన్నారు. ఈ నెల 10వ తేదీ వరకు చివరి తేదీ అని, కేవలం ఐదు రోజుల ముందే ప్రకటన ఇవ్వడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో చొరువ చూపి సెప్టెంబరు 10వ తేదీ వరకు పెంచే విధంగా ఆలోచన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

**- సంఘం జిల్లా కార్యదర్శి రాజేందర్**

మహముత్తారం, ఆగస్టు 8 ప్రభాతవార్తః





ఈ నెల 9వ తేదీన జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జెండా వద్ద మాట్లాడారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని, ఆదివాసీ మేధావులు, ప్రజలు, కవులు, కళాకారులు, మహిళలు, యువకులు , విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజా సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాపుల విజయ్, పెండరి స్వామి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## గృహ లక్ష్మీ అప్లికేషన్ గడువు పెంచాలి

**- బీఎస్పీ మండల అధ్యక్షులు రాజు**

మహముత్తారం, ఆగస్టు 8 ప్రభాతవార్తః

గృహలక్ష్మీ పథకం దరఖాస్తు గడువు పెంచాలని బీఎస్పీ మండల అధ్యక్షులు రాజు డిమాండ్ చేశారు. మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఏలాంటి ప్రచారం చేయకుండా దరఖాస్తులను ఆహ్వానించడం ఏమిటన్నారు. ఈ నెల 10వ తేదీ వరకు చివరి తేదీ అని, కేవలం ఐదు రోజుల ముందే ప్రకటన ఇవ్వడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. చాలా మంది అర్హులైన వారు దరఖాస్తు చేసుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఈ విషయంలో చొరువ చూపి గడువు పెంచే విధంగా ఆలోచన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## గోదావరిలో కొట్టుకువచ్చిన మృతదేహం లభ్యం

కడెం, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కడెం మండలం చిన్నబెల్లాల్ గ్రామ సమీపంలోని గోదావరిలో సోమవారం రోజున సాయంత్రం లభ్యమైన మృత దేహం వివరాలను పోలీసులు మీడియాకు వెల్లడించారకు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా రాయకల్ మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన శనిగారపు దేవయ్య(72) సంవత్సరాల వృద్ధునిగా గుర్తించి పోలీసులు దేవయ్య గత ఆదివారం రోజున ఇంటి నుంచి బయలుదేరినట్లుగా కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపి ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు మంగళవారం రోజు కడెం పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కడెం ఏఎస్సై భీంరావు తెలిపారు. మృతదేహాన్ని పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు కడెం పోలీసులు అప్పగించారు.

## నూతన తహసిల్దార్‌ను కలిసిన సారంగాపూర్ మండల దివ్యాంగులు

సారంగాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం నూతన తహసిల్దార్‌గా వచ్చిన ఎస్.శ్రీదేవిని సారంగాపూర్ మండల దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల దివ్యాంగుల అధ్యక్షులు సాకెపెల్లి సురేంధర్, ఉపాధ్యక్షులు టేకులపల్లి భోజన్న, కార్యదర్శి ద్యాగల పోతన్న, సభ్యులు భోజన్న, నర్సయ్యలు ఉన్నారు.

## ఓటు హక్కును ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలి

కడెం, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మాసాయిపేట్ సర్పంచ్ రామ గౌడ్ ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. గ్రామంలో నూతనంగా వచ్చిన ఓటర్లకు ఓటు హక్కు పత్రాలను పంపిణీ చేస్తూ మాట్లాడారు. ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగే ఎన్నికలలో ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పంజాల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీలో మరో విద్యార్థి ఆత్మహత్య

ముధోల్, ప్రభాతవార్త :

బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. మంగళవారం రోజున మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ట్రిపుల్ ఐటీలో పీయూసీ మొదటి సంవత్సరం చదువుతున్న జాదవ్ బబ్లు అనే విద్యార్థి హాస్టల్‌లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆసుపత్రికి తరలించేలోపే మృతిచెందాడు. విద్యార్థి స్వస్థలం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌గా గుర్తింపు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



